జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 17, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## రాజేంద్రనగర్ లో దారుణం

- గుర్తుతెలియని మహిళపై అత్యాచారం హత్య
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మహిళ హత్య కేసు
- ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు
- క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో ఆధారాల సేకరణ, కేసు నమోదు





- విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## కాంగ్రెస్ ప్రభుత్వం
# విద్యారంగానికి పెద్దపీట



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శంషాబాద్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల పాఠశాలలో విద్యార్థుల భవితనే పరమావధిగా ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. విద్యార్థులకు సన్న బియ్యం భోజనం అందించడంతో పాటు ప్రభుత్వం 4లో..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే
# లక్ష్యంగా పనిచేయాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో 100 మంది బిఆర్ఎస్ నేతల చేరిక

4లో..



## టీజీపీఎస్సీ ముట్టడించిన
# తెలంగాణ జాగృతి నాయకులు

గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్

2లో..



## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు

# పేదింటి ఆడబిడ్డలకు వరం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ లో 276 కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 92 కళ్యాణ లక్ష్మి, 184 షాదీ ముబారక్, మొత్తం 276 చెక్కులను మంగళవారం రాజేంద్రనగర్ తహసీల్దారు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ? 500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరపున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడుద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు. ఈ కకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## టీజీపీఎస్సీ ముట్టడించిన తెలంగాణ జాగృతి నాయకులు

### గ్రూప్ - 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని, జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి నాయకులు నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. మంగళవారం సుమారు 400 మంది జాగృతి కార్యకర్తలు, నాయకులు రెండు విడతలుగా టీజీపీఎస్సీని ముట్టడించి ప్రధాన గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక లోపాలతో గ్రూప్ -1 పరీక్షలు నిర్వహించిన విషయాన్ని రాష్ట్ర హైకోర్టు ఎత్తి చూపిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలకు అన్యాయం చేసే జీవో నం. 29 నుంచి మొదలుకొని ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన, మెయిన్స్ పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన అన్నింటా ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపించిందన్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు గ్రూప్ -1 పోస్టులను అమ్మకానికి పెట్టినట్టుగా ప్రచారం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం పంతానికి పోకుండా నిరుద్యోగులతో చర్చలు జరిపి వారు కోరుకున్నట్టుగా తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మ బలికి నిలువునా ప్రభుత్వం నిరుద్యోగులను ముంచిందని జాగృతి నాయకులు మండిపడ్డారు. అసెంబ్లీలో జాబ్ లెస్ బోగస్ క్యాలెండర్ ప్రకటించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి దానికి అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి నాయకులను పోలీసులు అరెస్టు చేసి వేర్వేరు ఠాణాలకు తరలించారు. టీజీపీఎస్సీ గేటు ఎక్కేందుకు ప్రయత్నించిన నాయకులను లాఠీలతో కొట్టారు. అరెస్టు సమయంలో జరిగిన తోపులాటలో పలువురు జాగృతి నాయకులకు గాయాలయ్యాయి. అరెస్టు చేసిన తెలంగాణ జాగృతి నాయకులను నాంపల్లి, అబిడ్స్, గాంధీ నగర్, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.



## జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం మెట్టు మండల అధ్యక్షుడిగా గుండె రంగయ్య

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షుడిగా లష్కర్ గూడా గ్రామానికి చెందిన గుండె రంగయ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. సంఘం వ్యవహారాలు జాతీయ సంఘం ఆదేశాలను బైలాస్ ప్రకారం నిర్వర్తించాలని ఆదేశించారు. నూతన మండల అధ్యక్షుడిగా నియమితులైన గుండె రంగయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతానికి కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమిస్తానన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడి నియామకానికి కృషిచేసిన సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

### పాపిరెడ్డి నగర్ లో వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానికవాసులతో కలిసి పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న అరువులను, ర్యాంపులను తొలగించి రోడ్డు వెడల్పు కోసం స్థానికవాసులు అధికారులకు, కాంట్రాక్టర్లకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పరిశీలన

### నాణ్యత ప్రమాణాలు పాటించండి

### “కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో సిద్ధార్థ స్కూల్ నుంచి డిపిఎస్ స్కూల్ వరకు నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఈ రోజు బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత మరియు లెవెల్స్ సరి చూసుకుంటూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులతో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, శంకరన్న డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ కాంతారావు మరియు తదితరులు పాల్గొన్నారు

రక్తదానం మహాదానం

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి రొల్లు రాధిక

**కేశంపేట సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదిన సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రొల్లు రాధిక గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు పసుల నరసింహ యాదవ్ కల్వకోలు తిరుపతి నర్సింలు మహేష్. కోకల కుమార్ పల్లె అంజయ్య భక్త వత్సల బాయిగడ్డ అయిలయ్య నరేందర్ రెడ్డి తో పాటు నాయకులు పాల్గొన్నారు



## ఫార్మా రంగంలోని సవాళ్లను ఎదుర్కోనేల చేయడం మా లక్ష్యం



**బంజారాహిల్స్, సెప్టెంబర్16(ప్రజాజ్యోతి) :** ప్రముఖ ఫార్మా కంపెనీ అయిన ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ లిమిటెడ్‌తో అనురాగ్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సహకారంలో భాగంగా, ఎంఎస్ఎన్ ఉద్యోగుల కోసం అనురాగ్ యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగం, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో 2025%-%26 విద్యా సంవత్సరానికి ఒక ప్రత్యేకమైన బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తారన్నారు. ఈ బ్రిడ్జ్ కోర్సు ద్వారా, మేము శిక్షణ పొందుతున్నవారికి సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు, ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తద్వారా వారు పరిశ్రమ అవసరాలకు సిద్ధమయ్యేలా, ఆత్మవిశ్వాసంతో ఉండేలా తీర్చిదిద్దుతాం. ఫార్మా రంగంలోని వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి పరిశ్రమ, విద్యాసంస్థలు నిరంతరం ఒకదాని నుంచి మరొకటి నేర్చుకునే నమూనాను సృష్టించడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ కీలక పాత్ర పోషిస్తుంది. పరిశ్రమకు సంబంధించిన శిక్షణా మాడ్యూళ్లను రూపొందించడం, లెక్చర్లు, ల్యాబొరేటరీ సెషన్లను నిర్వహించడం, శిక్షణ పొందుతున్నవారి పురోగతిని, మూల్యాంకనాలను పర్యవేక్షించడం వంటివి చేస్తుందన్నారు.

## కళాధర్ తరతరాల చేనేత వస్త్రాల సంప్రదాయం



**జూబ్లీహిల్స్, సెప్టెంబర్16(ప్రజాజ్యోతి) :** కళాధర్ కేవలం చీరల బ్రాండ్ మాత్రమే కాదు. తరతరాలుగా వస్తున్న నేత సంప్రదాయాన్ని కాపాడుతూ, దానికి నేటి తరం అభిరుచులకు అనుగుణంగా కొత్త రూపు ఇవ్వాలనే ఉద్దేశంతో కళాధర్ మొదలైందని నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యుత్తమ నాణ్యత, ప్రామాణికతతో నేటి తరానికి సరిపోయేలా సంప్రదాయ దుస్తుల షాపింగ్ అనుభవాన్ని కస్టమర్లకు కొత్తగా అందిస్తున్నామన్నారు. వినియోగదారులు నిజమైన, ప్రామాణికమైన వస్త్రాలను ధరించడంలో ఉన్న ఆనందాన్ని అనుభూతి చెందేలా చేయడం మా లక్ష్యం అన్నారు. కళాధర్ కేవలం ఒక బ్రాండ్ కాదు ఇది ఒక వారసత్వం కొనసాగింపు అని అన్నారు. రాకెట్ చీరలు మార్కెట్‌లోకి వచ్చాయి. ఇవి 20 సెకన్లలోపు కట్టుకునేలా రూపొందాయి. సంప్రదాయ చీరల అందాన్ని, హుందాతనాన్ని అలాగే ఉంచుతూ, ఆధునిక మహిళలకు సరిపోయేలా సౌలభ్యాన్ని జోడించారు. ఎక్కువ మంది ప్రజలు కళాధర్‌ను వ్యక్తిగతంగా అనుభూతి చెందేలా కోరుకుంటున్నారు. కస్టమర్ల కోసం ఆన్‌లైన్ వేదికను మరింత బలోపేతం చేసి, సులభతరం చేయాలనుకుంటున్నామన్నారు. చేనేత వారసత్వాన్ని సజీవంగా ఉంచడం, నేత కార్మికులకు మద్దతు ఇవ్వడం, వినియోగదారులకు ఆకర్షణీయమైన వస్త్రాలను అందించడం. కళాధర్ ఎల్లప్పుడూ ప్రామాణికత, అనుభవం, పరిణామం కోసం కళాధర్ నిలబడుతుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



**మేడ్చల్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మేడ్చల్ పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం మేడ్చల్ చెక్పోస్టు నుండి కొంపల్లి వైపు ద్విచక్ర వాహనంపై మహేశ్వర్ రెడ్డి అతని స్నేహితురాలు అనూష(20) ప్రయాణిస్తున్నారు. మేడ్చల్ పోలీసు స్టేషన్ పరిధి ఆక్సిజన్ పార్కు వద్ద ఎంపీ 28 హేచ్ 3645 గల లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఎస్లవత్ అనూష ఘటనా స్థలంలోనే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలైన మహేశ్వర్ రెడ్డిని మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే అవిశ్వాస తీర్మానం పెట్టాలి

**బిఆర్ఎస్ పార్టీ పిఏసిఎస్ నని నాపై ఎమ్మెల్యే కక్షసాధింపు**

**-మల్కారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ బుర్కుంట సతీష్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే అవిశ్వాస తీర్మానం పెట్టాలని మల్కారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ బుర్కుంట సతీష్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీష్ ను పదవి నుంచి తొలగించడంతో దాన్ని నిరసిస్తూ మంగళవారం శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సహకార సంఘం ఎన్నికలలో ప్రజల చేత డైరెక్టర్గా గెలిచి మెజార్టీ డైరెక్టర్లతో చైర్మన్ గా అయ్యామన్నారు. ఇలా ప్రజల చేత గెలిచిన మమ్మల్ని ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం సరికాదు అన్నారు. పార్టీలకు అతీతంగా సహకార సంఘం చైర్మన్ కొనసాగించాలన్నారు. నేను బిఆర్ఎస్ పార్టీ చెందిన పిఏసిఎస్ చైర్మన్ ను కాబట్టే తనపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కక్ష సాధింపు చర్యలో భాగంగా తనను తొలగించారన్నారు. నేను చేసిన తప్పేందో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కేవలం బిఆర్ఎస్ పార్టీ పిఏసిఎస్ చైర్మన్ కాబట్టి కాంగ్రెస్ లో చేరడం లేదని ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు. పదవులు ఎప్పటికీ శాశ్వతం కాదని, ఎంత ఇబ్బంది పెట్టిన పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా నాలుగుసార్లు గెలిచిన ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలో చేసిందేమీ లేదని, తన సొంత ప్రయోజనాలుకే పార్టీ మారడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేకు ఓటమి తప్పదు అన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ పిఏసిఎస్ చైర్మన్ ల పై ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలపై కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌస్ పాషా, కొనముల శ్రీనివాస్, శంకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, నరేందర్, రాజేందర్, వెంకట్ రెడ్డి, హనుమంత్, పరంధాములు, వెంకటేష్ ముదిరాజ్, బుర్కుంట మహేష్, మురళి, శ్రీశైలం, గుంటి చరణ్, శేఖర్, మహేష్, కొమ్ము గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట

**- విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడే**

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**- పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శంషాబాద్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల పాఠశాలలో విద్యార్థుల భవితనే పరమావధిగా ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. విద్యార్థులకు సన్నబియ్యం భోజనం అందించడంతో పాటు ప్రభుత్వం కావలసిన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తుండడం సంతోషకరంగా ఉందన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని అది ఒక గొప్ప సేవ అన్నారు. ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవ మని,ప్రతి ఒక్కరూ చదువు చెప్పే గురువుల ఆశీర్వాదం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపిడిఓ మున్ని, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 600 కోట్లు కాదు విద్యార్థులకు రావాల్సిన (స్కాలర్షిప్ రియంబర్స్మెంట్) ప్రతిఒక్కరుపాయి విడుదల చేసేవరకు ఉద్యమం ఆగదు. ఏబీవీపీ

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కూకట్పల్లి విభాగ్ కూకట్పల్లి జిల్లా చందానగర్ శాఖ అధ్వర్యంలో రాస్తారోక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయక అన్యాయం చేస్తుంది. ఈరోజు దాదాపు 9000 కోట్ల విద్యార్థుల బకాయాలు పెండింగ్ లో ఉన్నాయి. మీరు ఇచ్చినటువంటి 600 కోట్లు రాష్ట్రం లో ఏ మూలకు సరిపోతాయి అయ్యా. అసలు విద్యావ్యవస్థకు మంత్రి లేకపోయే అటు నిధులు లేకపోయే. భరిస్తున్నారు కదా అని చూస్తున్నారు ఏమో భరించే వాడినీ ఎదిరించే వాడిలా మారేవరకు చూసుకోకండి సర్ మీ యొక్క ప్రభుత్వం కానరాకుండా పోతుంది. ఇప్పటికైనా మేల్కొని విద్యార్థుల ప్రతి పైసా విడుదల చేసి విద్యశాఖ మంత్రి ని నియమించండి లేని పక్షాన విద్యార్థి పరిషత్ దేనికైన సిద్ధమే అని హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాఘవేంద్ర,నగర కార్యదర్శి తరుణ్,సంయుక్త కార్యదర్శిఅఖిల్,నగరఉపాధ్యక్షులు సంతోష్,ఇబ్రహీం,శివ,వంశీ,తరుణ్,నరేందర్,మౌనీందర్,సోను,సంజయ్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో 100 మంది బిఆర్ఎస్ నేతల చేరిక

**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే యాదయ్య సూచించారు. ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ముడిమ్యాల గ్రామానికి చెందిన 100 మంది బిఆర్ఎస్ నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు వై సుధాకర్, జనార్ధన్, యాదయ్య, వెంకటయ్య, జి సామయ్య అబ్దుల్ నబీ, అబ్దుల్ హా అన్నా నమస్తే సామయ్య శంకర్, ధనరాజ్, రాజు జంగయ్య నరేష్ సురేష్ వేణు దీపక్ మహేందర్ ఉదయ్ గోవర్ధన్ రెడ్డి రాములు దయాకర్ మధు శ్రీకాంత్ పవన్ డేవిడ్ దర్శన్ శ్రీరామ్ రాము సన్నీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు పడాల ప్రభాకర్, ఓబీసీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,



మాజీ ఎంపీటీసీలు స్వరూప, సుమలత సాయినాథ్, సీనియర్ నాయకులు హరికిషన్ రెడ్డి, వార్డు సభ్యులు జి. నర్సింలు, దుర్గేష్, పీఏసీఎస్ డైరెక్టర్ రాములు, జంగారెడ్డి, సత్యనారాయణ. పడాల మహేందర్, జనార్ధన్, మైనార్టీ నాయకులు వాజీద్, శ్రీనివాసరెడ్డి (కెఎల్ఆర్), సీహెచ్ గోపాల్, సాయిలు, రామచంద్రయ్య, రవి, భాస్కర్, సునీల్, సంజీవ్, మల్లేష్, ఎండీ. నయిమ్, ఖాజమీయా, హైమద్. హనీఫ్, చిరంజీవి, పడాల బాబు కుమార్, భాస్కర్, బూర్ల నిరంజన్, ప్రవీణ్. మల్లప్ప, దీనేష్‌రెడ్డి. భరత్‌రెడ్డి. రామచంద్రయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు

# జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వం మరిచిపోయింది: గౌటి రామకృష్ణ

- అండగా ఉంటామని చెప్పడం తప్ప ఎక్కడ అండగా ఉన్నారో చూపించండి
- ఆసుపత్రి పాలైన జర్నలిస్టులకు ఆసుపత్రి బిల్లు మొత్తం చెల్లించారా
- ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా జర్నలిస్టులకు అందని మొత్తం సహాయం
- జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఆదుకొనే దిక్కేలేదు
- 2సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ ఇవ్వలేదు, ఏంప్యానల్ చేయలేదు
- అవార్డులు కాదు సమయానికి ఆర్థికంగా ఆదుకోండి చాలు
- జర్నలిస్టులపై దాడులు చేసిన పట్టించుకోని పోలీసుల, ప్రజాప్రతినిధులు
- జర్నలిస్టుల పై దాడి చేసిన వాళ్ళని రక్షిస్తున్న పోలీసులు, తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నా వైనం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**

జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. సమాచారం శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం నుంచి వేచి చూస్తున్నాయని మరి వాటిని ఎందుకు ఎంప్యానెల్ చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే రేవంత్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని అందులో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసి తిరిగి వాళ్లపైన తప్పుడు కేసులు పెడుతుంటే పోలీసులు దాడి చేసిన వాళ్లకే సహాయం అందిస్తూ రిపోర్టర్లను శత్రువ ులుగా చూస్తున్నారన్నారు. జీతభత్యాలు దేవుడెరుగు అది వచ్చింది లేదు పోయేది లేదు దానికోసం కాలక్షేపం తప్ప జర్నలిస్టులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస ్తున్నారని అదే కాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలి స్టులను టార్గెట్ చేయడం ఎంతవ రకు సమంజమసం అన్నారు. అధికారుల అవినీతిని, నిర్లక్ష్యాన్ని, బాధ్యతాం ాహిత్యాన్ని బయటకి తీయడం వల్లనే ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ విధానాలు ప్రజలలోకి వెళతాయని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఎమ్మెల్యేల నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు మరిచి పోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప వాళ్ల కోసం చేసింది శూన్యమన్నారు. మాటలు ఎన్నైనా చెప్పవచ్చని వాటిని అమలుపరచడం చేసినప్పుడే చెప్పిన మాటలకు సార్థకత ఉంటుందన్నారు. జీవో ల ప్రకారం ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు కార్డులు ఇస్తే అదే అవార్డులు ఇచ్చినంత గొప్ప అని ఇక అవార్డులు ఇచ్చిన జర్నలిస్టులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తిస్థాయిలో బిల్లు చెల్లిస్తే అదే వాళ్లకు పెద్ద అవార్డు అని వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయని తెలిపారు. అనారోగ్యాల పాలవుతున్న జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తి మొత్తం చెల్లించి సంక్షేమం కోసం పాటు పడతామని చెబితే బాగుంటుందని ఈ సందర్భంగా సమాచారం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి కి గౌటి రామకృష్ణ సూచించారు. ఇప్పటికైన రేవంత్ సర్కార్ స్పందించి జర్నలిస్టులపై మాటిమాటికి ప్రకటన చేయడం కాకుండా వాటిని అమలు చేయడం చేస్తే బాగుంటుందని కోరారు.



# తీవ్ర మనస్థాపానికి గురైన ఓ గృహిని ఆత్మహత్య



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** తన తల్లి మందలించిందని తీవ్ర మనస్తాపని గురైన ఓ గృహిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం కి చెందిన జానకిరామ్ భార్య తులసమ్మ బ్రతుకుతెరువు కోసం మూసాపేట్ లోని యాదవ బస్తీలో నివాసము ఉంటూ రోజువారి కూలిగా జీవనం సాగిస్తున్నారు. కాగా వీరి కూతురు రమ్య (18) సంవత్సరాలు మూడు నెలల క్రితం అశోక్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. అశోక్ జెసిపి డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడు. రమ్య ఎప్పుడు ఇంటిలో పని చేయకపోగా ఫోన్ చూస్తూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండేది. వివాహం అయిన తర్వాత కూడా ఇంటి పనులు చేయకుండా ఇలాంటి పనులు చేస్తున్నావని తల్లి రమ్యను మందలించింది. తీవ్ర మనస్థాపానికి గురైన రమ్య సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన గదిలోకి వెళ్లి ఫ్యాన్ కొక్కానికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తులసమ్మ రమ్య గది దగ్గరికి వెళ్లి తలుపులు కొట్టగా ఎంతకీ తీయకపోవడంతో పక్కన ఉన్న కిటికీలోంచి చూడగా రమ్య ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే తన అల్లుడు అశోక్ కు సమాచారం అందించగా వెంటనే ఇంటికి వచ్చిన అశోక్ తలుపులను పగలగొట్టి దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే రమ్య చనిపోయినట్లు డాక్టర్లు తేల్చి చెప్పేశారు. తల్లి తులసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపడుతున్నారు.

# నేడు స్వాస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

- ప్రోగ్రాం ఏర్పాట్లను పరిశీలించిన ఏఓ మహమ్మద్ షఫీవుద్దీన్ డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్రబాబు



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో స్వాస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు అధికారులు సిబ్బందికి సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫీయుద్దీన్, జిల్లా ఉపవైద్యాధికారి నాగేంద్రబాబు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం స్థానిక మునిసిపల్ కేంద్రంలోని కెజీఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఏర్పాట్లు పరిశీలించారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2:00గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని బీజేపీ నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నం తెలిపారు. కావున బిజెపి శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ డిసిసి అధ్యక్షుని పరామర్శించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ వాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి అనారోగ్య కారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన దగ్గరికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పడాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో దారుణం

- గుర్తుతెలియని మహిళపై అత్యాచారం హత్య
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మహిళ హత్యకేసు
- ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు
- క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో ఆధారాల సేకరణ, కేసు నమోదు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** ఓ గుర్తు తెలియని మహిళపై అత్యాచారం హత్య చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్పూర్ వద్ద మూసి బ్రిడ్జి కింద చోటు చేసుకుంది. ఈ మహిళా అత్యాచారం హత్య కేసు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ నుండి కిస్మత్పూర్ వెళ్లే మూసి బ్రిడ్జి కింద ఓ గుర్తి తెలియని మహిళ శవం పడి ఉందని స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించగా మృతి చెందిన మహిళ 30 నుండి 35 సంవత్సరాల లోపు ఉంటుందని, మృతదేహం పై బట్టలు లేకపోవడంతో ఆమెపై అత్యాచారం చేసి అనంతరం హత్య చేసినట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండడంతో ఆ మహిళ చనిపోయి దాదాపు మూడు రోజులు అవుతుందని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. దగ్గరలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నమన్నారు. మహిళను ఎక్కడో హత్య చేసి ఇక్కడ పడేసి వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై అత్యాచారం, హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కెసిఆర్ దే

- బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**మహేశ్వరం, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కెసిఆర్ దే అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల చెరువు ఘాట్లను దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగల సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని గుర్తుచేశారు. ఒకప్పుడు చెరువులు మురికి కుప్పాలుగా ఉండేవి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ, ఎస్ ఎన్ డి పి నాలాల్ నిర్మించి, పూడికతీతల ద్వారా చెరువులు అతి సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి కోసం ప్రభుత్వం చెరువుల్లో చేపలు విడిచేవారని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క చెరువులో కూడా చేపలు విడలేదని మండిపడ్డారు. గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. విజన్ ఉన్న నాయకుడైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ బోనాల పండుగల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేవారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజు నాయక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మహేశ్వరం మండల 12, 14 టైర్స్ లారీ యూనియన్ అసోసియేషన్



**మహేశ్వరం, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల పరిధిలోని హర్షగూడ గ్రామానికి చెందిన వి. రాజు నాయక్ మరణ వార్త తెలుసుకున్న మహేశ్వరం యూనియన్ అసోసియేషన్ మెంబర్స్ వాళ్లు హర్షగూడ గ్రామం చేరుకుని రాజు నాయక్ మూడు రోజుల దినాలు సందర్భంగా పూలమాలవేసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరమర్శిస్తూ రాజు లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని గుండె నిబ్బరంతో ఉండాలని చెప్పిన లారీ యూనియన్ అసోసియేషన్ మెంబర్స్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి యూనియన్ తరపున 11000 వేల రూపాయలు హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహేశ్వరం లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు మునావత్ శ్రీనివాస్ గారితో పాటు యూనియన్ సభ్యులు చంద ర్, తార్య, బా ణావత్ దశ్రు, మేగ వత్ విక్ర మ్, రామావత్ రమేష్. ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనాడు ప్రతిభాపాటవ పోటీలు



**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీలో దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను వ్యాసరచన రూపంలో వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్ బాబు రవీంద్రరావు, షాజహాన్ సిద్ధికి విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి స్వాగతం పలికిన

# తుక్కుగూడ మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ సామ్యూల్ రాజ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ మంకల్ గ్రామానికి బతుకమ్మ ఘాటుకు విచ్చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి మొక్కతోతుక్కుగూడ మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ సామ్యూల్ రాజ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి, లక్ష్మయ్య రవి నాయక్, వీరేష్ గౌడ్, సుధాకర్, వెంకట్, రాజిరెడ్డి, నాసర్ ఖాన్ వెంకటేష్, శ్రీధర్ రెడ్డి, అన్వేష్, శ్రీలత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎస్ సి ఎస్, డైరెక్టర్ చందుపట్ల రాజీనామా

**ఘట్ కేసర్, సెప్టెంబర్ 16** ఘట్ కేసర్ ఎస్ ఎఫ్ సీ ఎఫ్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు, ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం గత మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ అవినీతి అక్రమాలకు పాల్పడడం తో కేవలం ఘట్ కేసర్ సొసైటీ లో మాత్రమే రుణ మాపి జరుగలేదని పాలక మండలి అలసత్వం తో కూడిన నిర్లక్ష్యం వల్ల తాను రాజీనామా చేస్తున్నట్టు పత్రిక ప్రకటన లో వివరించారు, ఎస్, సీ ఎస్, లో రుణాలు పొందిన 1189మంది రైతులకు ఋణ మాఫి అమలు కాలేదని భావిస్తు, అందుకు నైతిక భాధ్యత వహిస్తూ డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తున్నామన్నారు, అవినీతి కి పాల్పడిన ఎం డి కరుణాకర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు,

# మేడ్చల్ ఎలక్ట్రానిక్ కమిటీ అధ్యక్షుడిగా సత్యపాల్ రెడ్డి



**మేడ్చల్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** మేడ్చల్ మండల ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సత్యపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా వెంకట్, ఉపాధ్యక్షులుగా ఖాజా, దయానంద్, కోశాధికారిగా రాజశేఖర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో వారి హక్కుల కోసం పోరాడుతానని కార్యక్రమంలో మహేష్ యాదవ్, గోపాల్, విశ్వ, ప్రభాకర్, నక్షత్రం పాల్గొన్నారు..

# కలిసి నడుద్దాం... రండి

**- జపానీయుల 100 ఏళ్ల ఆరోగ్య రహస్యం ఇదే**
**- సుఖసంతోషాలకు డబ్బు కాదు - ఆర్యోగం కావాలి**
**- తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల 2 కి.మీ. నడక చేసిన**
**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి**





**మహేశ్వరం, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు వూరికే అనలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉదయం నడక, వ్యాయామంతో వందేళ్ల ఆయుషును సొంత చేసుకోవచ్చని లక్ష్మారెడ్డి తెలిపారు. తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన నాయకులను చూసి మెయిన్ గేట్ వద్దే కారు దిగారు. అందరం కలిసి నడుద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ వేగంగా నడకను ప్రారంభించారు కేఎల్ఆర్. అందరూ కార్లు పక్కన పెట్టి ఆఫీసు వరకు 2.కి.మీ వరకు అడుగులు చేశారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారు మాట్లాడుతూ మనం తిన్న ఆహారం త్వరగా జీర్ణమవటం, మన ఒంట్లో క్యాలరీల కొవ్వును కరిగించుకోవాలంటే ఉదయం సాయంత్రం వ్యాయామం లేదా నడక ముఖ్యమన్నారు. జపానీయులు 100 ఏళ్లకు పైగా బతకడానికి కారణం ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం అన్నారు. పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల ప్రస్తుత జీవితంలో చిన్నారులు సైతం ఒబెసిటీతో బాధపడటం, అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలంటే వయస్సుతో సంబంధం లేకుండా ఎక్స ర్ సైజులు, వామప్స్ తప్పకుండా ఒక గంట పాటు చేసి పోషకాహారం తీసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి:

**- రాధాకృష్ణ యాదవ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** బీజేపీ సేవా పక్షం 2025 – హాఫీజ్ పేట్ డివిజనకార్యశాల హుడా కాలనీ లో, ఈ సమావేశం హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ సేవా పక్షం కార్యశాల జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ (ఆర్.ఆర్. జిల్లా అర్బన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్) పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ..... బిజెపి రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02.వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం డివిజన్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి, "హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణ (హైదరాబాద్ నిజాం పాలలోని ప్రాంతం ) భారతదేశంలో విలీనం అయింది, అ లాగే ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 75వ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని అని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సేవా పక్షం డివిజన్ కన్వీనర్ అజిత్ సేనాపతి, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు, మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, బిజెపి జిల్లా ఐటీ సెల్ కో- కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పృథ్వీ కాంత్ గౌడ్, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు రాజు ముదిరాజ్, జగదీశ్వర్ గౌడ్, మహిళా నాయకురాలు పార్వతి, నిర్మలా, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో, శివ ముదిరాజ్, డివిజన్ బిజెపి నాయకులు పీ శ్రీనివాస్, నరసింహ యాదవ్, శ్రీకాంత్, రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామచంద్ర యాదవ్, బాలరాజు, ఆకాష్ గౌడ్, లక్ష్మణ్, బీజేవైఎం నాయకులు మహేష్ గౌడ్, రామకృష్ణ, ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువలో పాస్‌పోర్టు సేవలు

**ప్రారంభించిన సాంకేతిక పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**
**- రాయదుర్గంలో అత్యాధునిక సదుపాయాలతో సరికొత్త పాస్‌పోర్టు సేవా కేంద్రం**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం పాత ముంబయి రోడ్డులో సిరి బిల్డింగ్‌లో 31,000 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన కొత్త పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని సాంకేతిక పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్టణం మహేందర్ రెడ్డి, పీఏసీ చైర్మన్ %డ% శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, డాక్టర్ కే జై శ్రీనివాస జాయింట్ సెక్రటరీ ,సిపిఓ, రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ శ్రీమతి స్నేహజ ఐ ఎఫ్ ఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... పాస్‌పోర్టు సేవా కేంద్రం ప్రారంభంతో శేరిలింగంపల్లి ప్రజలకు పాస్‌పోర్టుకు సంబంధిత సేవలు మరింత చేరువలో, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పాస్‌పోర్ట్ అనేది భారతీయుల అంతర్జాతీయ గుర్తింపు పత్రం అని, అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఏర్పడే ముందే యువత పాస్‌పోర్ట్ తీసుకోవాలని సూచించారు. కొత్త భవనంలో రోజుకు 1000 స్లాట్లు అందుబాటులో ఉండడం వల్ల సేవల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కేంద్రం శేరిలింగంపల్లి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు, అత్యవసర అవసరాల సమయంలో వేగవంతమైన సేవలు అందించేలా రూపుదిద్దుకుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 ఏళ్లలో పాస్‌పోర్టు సేవలను దేశ ప్రజలకు చేరువ చేయడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. 2014లో దేశవ్యాప్తంగా 110 పాస్‌పోర్టు సేవా కేంద్రాలుండగా, నేడు ఆ సంఖ్య 550కు పైగా పెరగడం ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించిందని, పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను సులభతరం చేసి వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు టోలీచౌకీ షేక్‌పేట్‌లోని ఆనంద్ సిలికాన్ చిప్ భవనంలో కొనసాగుతున్న పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ఇప్పుడు రాయదుర్గం సిరి బిల్డింగ్‌లోకి మార్చారు. అత్యాధునిక సదుపాయాలతో మంగళవారం ప్రారంభమైన ఈ కేంద్రం ఇకపై పూర్తిస్థాయిలో ప్రజలకు అన్ని సేవలను అందిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళ నాయకులు, మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానిలు తదితరులు పాల్గొన్నారు.



## కీర్తిశేషులు అందెల సుమలత యాదవ్ సంవత్సరికం లో పాల్గొన్న

**- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ప్రియ మిత్రుడు యువజన నాయకుడు అందెల కుమార్ యాదవ్ సతీమణి కీర్తిశేషులు అందెల సుమలత యాదవ్ సంవత్సరికం లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆత్మీయంగా ఆప్యాయంగా పలకరిస్తూ అందరిలో కలిసిమెలిసి ఉంటూ తన నడవడికతో మా అందరి మనసులు గెలుచుకొని అందనంత దూరానికి వెళ్లిన మా జ్ఞాపకాలలో నువ్వు ఎల్లప్పుడు మాతోనే ఉంటావని మీ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని అన్నారు. అందెల కుమార్ యాదవ్ కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల సంఘాల రాష్ట్ర నాయకులు రామకృష్ణ గౌడ్ సీనియర్ జర్నలిస్ట్, దౌల్తాబాద్ బీసీ నాయకులు కృష్ణ యాదవ్, అందేలా సత్యనారాయణ యాదవ్, పాశం రాజు యాదవ్, గోపి నగర్ బిసి సంఘాల అధ్యక్షులు ఎస్ హరికృష్ణ చారి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పాములేటి యాదవ్, సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం యువజన భాగమ అధ్యక్షులు పెరుగు గణేష్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్ అందెల కిరణ్ యాదవ్, అందేలా కిషోర్ యాదవ్, పులి సాయి యాదవ్, కొడకంచి శ్రీశైలం యాదవ్, అందేలా వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కీర్తిశేషులు అందేలా సుమలత కి శ్రద్ధాంజలి తెలిపారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవానికి భారీగా తరలి రండి

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ల సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నేడు ఎల్బీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించే శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవానికి విశ్వబ్రాహ్మణ సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి, గౌరవ అధ్యక్షులు పర్వతం శ్రీనివాసా చారి పిలుపునిచ్చారు. నేడు ఉదయం ఎనిమిది గంటల నుండి యజ్ఞ మహెూత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఇందులో భాగంగా విశ్వకర్మ పూజ, విశ్వకర్మ యజ్ఞము, మహాసభ, మహా ప్రసాద వితరణము, అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దైవ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సోదరులు, సోదరమణులు పాల్గొని విశ్వకర్మ భగవానుడి కృపకు పాత్రులు కావాలని వారన్నారు.





## నగరంలో రెండు రోజుల సీఐఐ పేపర్‌టెక్ 19వ ఎడిషన్ ప్రారంభం




**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** : 'మేక్ ఇండియన్ పల్ప్ కాగితపు పరిశ్రమను ప్రపంచ స్థాయిగా మార్చండి' అనే థీమ్‌తో భారతదేశ పల్ప్ కాగితపు రంగంలో ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించే సీఐఐ పేపర్‌టెక్ 19వ ఎడిషన్ రెండు రోజుల(సెప్టెంబర్ 16, 17) సమావేశం మంగళవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో ప్రారంభమైనట్లు భారతీయ కాగితపు తయారీదారుల సంఘం(ఐపిఎంఏ) అధ్యక్షుడు, నైని పేపర్స్ లిమిటెడ్ ఎండీ పవన్ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఒకచోట చేర్చి ఈ రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు పెంచే వ్యూహాలను ఈ కార్యక్రమంలో చర్చించినట్లు చెప్పారు. ఇండియన్ న్యూస్‌ప్రింట్ తయారీదారుల సంఘం(ఐఎన్ ఎంఏ) వైస్ ప్రెసిడెంట్, ఎమామి పేపర్ లిమిటెడ్ సీఈఓ సుశీల్ కుమార్ ఖేతాన్, భారతీయ వ్యవసాయ, రీసైకిల్డ్ పేపర్ మిల్స్ అసోసియేషన్(ఐఎఆర్ పిఎంఎ) అధ్యక్షుడు, రామా పేపర్ మిల్స్ లిమిటెడ్ ఛైర్మన్, ఎండీ ప్రమోద్ అగర్వాల్ పేపర్ సెక్టార్‌లో ఉత్తమ అభ్యాసాల మాన్యువల్(వాల్యూమ్-13)ను విడుదల చేశారు. అనంతరం పల్ప్, పేపర్ రంగానికి విశేష కృషి చేసిన శేషసాయి పేపర్, బోర్డ్స్ లిమిటెడ్ ఛైర్మన్ ఎన్.గోపాలరత్నంను విశిష్ట వ్యక్తిత్వ అవార్డుతో సత్కరించారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగించిన ఎస్ఐ నుమాన్ అలీ




**బషీరాబాద్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** పోగొట్టుకున్న సెల్ఫోన్లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సిఈఐఆర్ ద్వారా ఫోన్లను వెతికి పట్టుకొని పోగొట్టుకున్న వారికి అందజేయడం జరిగింది. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో వివిధ ప్రాంతంలో గత కొన్ని రోజుల క్రితం ఫోన్లు ఎవరికివారు పోగొట్టుకున్నారు. వారు బషీరాబాద్ పిఎస్ నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ పోలీసు సిబ్బంది వేరు వేరుగా కేసులు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విపమెంట్ ఐడెంటింటి రిజిస్టర్ సీఈఐఆర్ అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ ఫోన్లను వెతికి పట్టుకున్నారు ఈ సందర్భంలో ఎస్ఐ నుమాన్ అలీ బాధితులను మంగళవారం రోజు స్టేషన్ కు పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాఎస్ఐ పోలీస్ సిబ్బందికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైటర్ నర్సింలు, నాగేంద్రయ్య, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను రక్షించాలి

**-వెలకట్టలేనిది ప్రకృతి సంపద**

**-ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి మమతా**



**తాండూర్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి:-** అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి మమత సూచించారు. మంగళవారం రోజు పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినవరల్డ్ ఓజోన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి మమత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడ ఇప్పటి నుంచే మొక్క నాటడం అలవాటుగా మార్చుకుంటే భవిష్యత్తు తరాలకు ఉప యోగ పడే వృక్ష సంపద అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు సత్యం, రమాదేవి, లావణ్య, సంతోష్ కుమార్, అనురాధ, శ్రీధర్, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఎన్జీవో ప్రతినిధి వెంకటేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**







**చేవెళ్ల సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చేవెళ్ల మండలం లక్ష్మి గూడ గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు,5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, గుండాల గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షలతో స్ట్రీట్ లైట్స్, సాయి రెడ్డి గూడా గ్రామంలో 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, అల్లవాడ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు,5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, చన్వెల్లి గ్రామంలో 30 లక్షలు నిధులతో సీసీ రోడ్లు 10 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, గొల్లపల్లి గ్రామంలో 10 లక్షలు నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ధర్మసాగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, కుమ్మెర గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, రావులపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ముడిమ్యాల గ్రామంలో 40 లక్షల నిధులతో సీసీ రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే యాదయ్యకు ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముడిమ్యాల గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు, ఉచిత రేషన్ కార్డులు, గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పదిలక్షలు, రైతు భరోసా, రైతు బీమా, రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఇలా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. ముడిమ్యాల్, ఎల్కాగూడ రోడ్డుకు బీటీ కోసం నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముడిమ్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె సరిత ప్రతాప్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బెల్టు షూస్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. గోనె ప్రతాప్ రెడ్డి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వారిని అభినందించారు. వారికి ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుండాల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మణ్ గౌడ్, పాండు గౌడ్, కేసారం శ్రీనివాస్, రామచంద్రయ్య గౌడ్, ధవల్గారి గోపాల్ రెడ్డి, లొంక శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్, పడాల ప్రభాకర్, రామ్ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్, బుర్ల మహేష్, తలారం మాణిక్యం, శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, గోటూరి బాలయ్య, సాయినాథ్, వాజిద్, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, సత్య నారాయణ గౌడ్, ఊరడి ప్రవీణ్, శ్రీరామ్, రవి, భాస్కర్ సునీల్, నయీమ్, ఖాజామీయా, హైమద్, ప్రసాద్, చిరంజీవి మల్లేష్, కావలి బుచ్చయ్య, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, బుడ్డన్నల బాలరాజు, మాజీ ఉప సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు మొకిల కిష్టయ్య, మాజీ ఉప సర్పంచులు కేసారం రాములు చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోటూరి సుదర్శన్ గౌడ్, నిరంజన్, గోపాల్, చాకలి శ్రీనివాస్,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే స్పెషల్ సర్చ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది

**- డిఐజి చార్మినార్ జోన్ తఫ్సీర్ ఇక్బాల్**




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**: జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే స్పెషల్ సర్చ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని డిఐజి, ఛార్మినార్ జోన్- తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిఐజి గారు పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డిఎస్పి ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓ వైపు ప్రజలకు నీళ్లు లేవు. మరో వైపు రైతులకు సరిపడా యూరియా లేదు

**- ప్రజా పాలనలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు,రైతులు,**

**- ప్రజా సమస్యలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు.**



**ధారూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** ఓ వైపు ప్రజలు గ్రామలలో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరో వైపు రైతులకు సరిపడ్డ యూరియా దొరకక పోవడంతో రైతులు నాన్నా కష్టాలు పడుతున్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు నాలుగు ఐదు రోజుల నుండి నీళ్లు రాకపోవడంతో ప్రజలు కష్టాలు పడుతున్నారు.ప్రజలు గ్రామాలలో నీళ్లు లేక ఇబ్బందులకు గురైతే అధికార పార్టీ నాయకులు ప్రజల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే సరియైన సమయం అని ప్రతి పక్ష నాయకులు ప్రజలోకి వెళ్తు ప్రభుత్వం అనేక హామీలు ప్రజలకు ఇచ్చి అమలు చేయడంలో విపలం అయిందని ప్రజలకు వివరిస్తున్నారు.అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రజలకు దూరంగా ఉంటున్నారు.రైతులకు సరిపడ్డ యూరియా దొరకక పోవడం ఒక్కొక్కరైతుకు ఒక్కొక్కబస్తా యూరియా దొరకడంతో రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామలలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు అంటున్నారు.చేసేది ఏమీ లేక వ్యవసాయ పొలాల వద్ద ఉన్న బోరుల నుండి ఆటోలు ట్రాక్టర్ల ద్వారా ద్విచక్ర వాహనాలపై నీళ్లు తెచ్చుకుంటున్నారు.దీంతో గ్రామ పంచాయతీలాలో నిధులు ఉంటే సమస్యలు రాకుండే అని గత 20 నెలలుగా ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీయులకు నిధులు రావడంలేదని ప్రజలు అంటున్నారు.ప్రతిపక్ష నేతలు ప్రజలలోకి నేరుగా వెళ్లి ప్రజా పాలన పేరుతో కొనసాగుతున్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక అమలు కాని హామీలు ప్రజలకు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 13 అంశాలు 420 హామీలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ప్రజలకు వివరిస్తున్నారు.రైతులు వేసిన వరి పంటలకు యూరియా సకాలంలో యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ప్రజలకు వివరిస్తూ ప్రతి పక్ష పార్టీ నాయకులు ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. రైతులకు ఒక్క బస్తా యూరియ ఇవ్వడంతో పొలాల్లో వేయడానికి సరి పోక పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ప్రజలు రైతులు ప్రభుత్వం పై గురుగా ఉన్నారని చెప్పవచ్చు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే ప్రభుత్వం పై ప్రజలు రైతులు కొంత కోపంగా ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది.ప్రభుత్వం ప్రజలతో తిరిగి మమేకం కావడానికి ఏం చేస్తుందో వెచి చూడాల్సిందే అని ప్రతిపక్ష నాయకులు ఎదురుచూస్తున్నారు.ప్రజలకు ప్రభుత్వం సహాయం చేస్తుందో లేదో వేచి చూడాల్సిందే నాన్ని యువనాయకులు అంటున్నారు.గ్రామాలలో అక్కడక్కడ అధికార పార్టి నాయకుల ప్రస్తావన వస్తే ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.ప్రస్తుతం గ్రామాలలో పార్టి నాయకుల పరిస్థితి గోరంగా ఉందని ప్రతిపక్ష యువ నాయకులు అంటున్నారు. సొంత పార్టీ నాయకులు ఎవరికి ఏం చెప్పాలో అర్థం కాక అయోమయంలో పడ్డారు.ప్రజలకు దూరంగా రైతులకు దూరంగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# ఘనంగా పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ జన్మదిన వేడుకలు



**ధారూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ కు జన్మదినం సందర్భంగా మాజీ తాజా ఉప సర్పంచ్ డి,శ్రీనివాస్,మాజీ తాజా వర్డ్ మెంబర్ లు కే,రమేష్,శ్రీనివాస్,గ్రామ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్,వెంకటేశం,సీనియర్ నాయకులు వి,అంజీలప్ప,గ్రామస్తులు ఎస్,భిచప్ప,విజయ్,మొక్క ను అందించి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ యువనేత పిలిస్తే పలికే అన్న, అన్న అంటే నేను ఉన్నానంటూ ముందుండే యువ నేత మంచికి మారు పేరు మహ్మద్ సలావుద్దీన్,సంపాదించిన ధనం తనకోసం వాడుకుంటే స్వార్థం పది మందికోసం ఖర్చు చేస్తే పరమార్థం అదే తనలోని మంచితనంతో ముందుకు సాగె ఆపద్బాంధవుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.సుపరిచితుడు నాగసముందర్ గ్రామానికి చెందిన యువ నేత స్వగ్రామమే కాదు హైదరాబాద్ లోని పాతెనగర్ మైనార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న మహమ్మద్ సలావుద్దిన్,చారవాణి లో పంచాయతీ కార్యదర్శి కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరువతో త్రాగునీటి సమస్య పరిష్కారం



**యాలాల : సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** యాలాల్ మండల కేంద్రంలో త్రాగునీటి సమస్య శాశ్వతంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరువతో పరిష్కరించిన యాలాల కాంగ్రెస్ పేరి రాజేందర్ రెడ్డి మంచినీటి బోరు ప్రారంభించారు,ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మోహిజ్,సహాయ కార్యదర్శి గొల్ల చందు,గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి,మైను,గడ్డం వెంకటయ్య గౌడ్, పేరి మధుసూదన్ రెడ్డి,దూస చంద్రశేఖర్,చాకలి సూరి(సుదర్శన్),సాయిలు,బాగాని రాజు మరియు కాలిని వాసులు పేరి రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం




**కొడంగల్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** : ప్రభుత్వ డీగ్రీ కళాశాల, కోడంగల్ లో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ అనునది వాతావరణం యొక్క స్ట్రాటో ఆవరణంలో నీలి రంగులో ఉన్న ఒక అమూల్యమైన వాయువు అని, ఇది సమస్త జీవరా శిని చర్మ కాన్సర్, క్యాటరాక్ట్ వంటి భయంకర ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే అతినీలలోహిత కిరణాల నుండి ఒక గొడుగు వలె సంరక్షిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహ కలిగి ప్రకృతి హితంగా ప్రవర్తించాలని కోరారు. రిఫ్రీజిరేటర్లు మరియు ఎయిర్ కండిషనర్లలో వాడే క్లోరో ఫ్లోరో కార్బన్ లకు బదులుగా హైడ్రోఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో ఈథర్లు వంటి సురక్షిత రసాయనాలను వాడాలని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి యం. హరిప్రియ క్లోరో ఫ్లోరో కార్బన్ వంటి ఓజోన్ వినాశకాలు ఓజోన్ పొరతో చర్య నొంది దానిని ధ్వంసం చేసే విధానాన్ని నమూనాలతో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక స్కిట్ ద్వారా పర్యావరణం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, టి. రాంబాబు, ఆర్. శ్రీనివాస్, డా. వి. శ్రీధర్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# నేడు విశ్వకర్మ మహా యజ్ఞం




**పరిగి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) :**విశ్వకర్మ భగవాన్ పుట్టినరోజు సందర్భంగా విశ్వకర్మ యజ్ఞ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పరిధిలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు హెూమాలు , నిర్వహించనున్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 8.05 గంటలకు ద్వజారోహణం, 8:20 గంటలకు విశ్వకర్మ భగవాన్ ఊరేగింపు, 10.05 గంటల గణపతి హెూమం , 11.05 గంటలకు గాయత్రి, విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. హెూమం పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేకంగా వండిన ప్రసాద వితరణ. మధ్యాహ్నం ప్రముఖులచే ప్రసంగము సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పూజ యజ్ఞ కార్యక్రమాలకు విశ్వకర్మ బంధువులంతా హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.